సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 11 । నవంబర్ । 2023



వనధన్ వెలుగులు

- వెదురుబొంగులతో కొవ్వొత్తులు
- వినియోగదారులను ఆకట్టుకునేలా తయారీ
- గిరి మహిళల వినూత్న ప్రయత్నం

రంపచోడవరం డివిజన్ పరిధి మారేడుమిల్లి మండలం దేవరపల్లి, సున్నంపాడులో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వన్‌ధన్ వికాస్ కేంద్రం సభ్యులు కాస్త వినూత్నంగా ఆలోచిస్తున్నారు. స్థానికంగా ఉన్న వనరులతో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తూ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. దీపావళి పండగకు వినియోగించే కొవ్వొత్తులను వినియోగదారులను ఆకట్టుకునేలా వెదురు బొంగులతో తయారు చేసి అమ్మకాలకు సిద్ధం చేశారు.



ఆకర్షణీయంగా కొవ్వొత్తులను తయారు చేసేందుకు వెదురు బొంగులను సిద్ధం చేస్తున్న గిరి మహిళలు



మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేస్తున్న వెదురు బొంగు కొవ్వొత్తులు



అమ్మకానికి సిద్ధం చేసిన వెదురు బొంగులతో కొవ్వొత్తులు

రంపచోడవరం: గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వన్‌ధన్ వికాస కేంద్రం (వీడీవీకే)ను మారేడుమిల్లి మండలం దేవరపల్లి, సున్నంపాడు గిరిజనులు సద్వినియోగం చేసుకుంటున్నారు. 2021లో దేవరపల్లి వన్‌ధన్ వికాస కేంద్రం (వీడీవీకే) పేరిట ఏర్పాటైన ఈ గ్రూప్‌లో దేవరపల్లి, సున్నంపాడు గ్రామాలకు చెందిన సుమారు 300 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో కొంతమంది మహిళలు ఈ ఏడాది వెదురు బొంగులతో కొవ్వొత్తుల తయారీపై దృష్టి సారించారు. స్థానికంగా ఉన్న వనరులతో వీటిని తయారు చేసి ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకుంటున్నారు.

డిమాండ్‌ను బట్టి..

దీపావళి సీజన్ కావడంతో మార్కెట్లో కొవ్వొత్తులకు మంచి డిమాండ్ ఉంది. స్థానికంగా అందుబాటులో ఉండే వెదురు బొంగులకు కొవ్వొత్తులను జోడించి వినియోగదారులను ఆకట్టుకునేలా కళాత్మకంగా వీటిని తయారు చేస్తున్నారు. ఇందుకుగాను రైతు పట్టా భూమిలోని వెదురును సేకరించి వినియోగిస్తున్నారు. బొంగులను కావాల్సిన సైజుల్లో కట్ చేసి వాటిలో రంగు రంగుల మైనాన్ని నింపి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. వెదురు బొంగుల్లో ప్రమిదలను అమర్చి విక్రయానికి సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది సుమారు వెయ్యి వరకు విక్రయించాలన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

మూడు చోట్ల స్టాళ్లు..

● రంపచోడవరంలో గిరిజన సహకార సంస్థ కార్యాలయం, ఐ. పోలవరం జంక్షన్, రాజమహేంద్రవరంలో స్టాళ్లను ఏర్పాటుచేశారు. రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే వీరికి అవసరమైన సహకారం అందిస్తున్నారు. దీపావళి సీజన్‌లో వీటికి మంచి డిమాండ్ ఉన్నందున ఎక్కువ సంఖ్యలో తయారు చేసేందుకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామని వారికి తెలిపారు.

భారీ అమ్మకాలకు అవకాశం



దీపావళి పండగ నేపథ్యంలో శని, ఆదివారాలు సెలవు కావడంతో అమ్మకాలు పెద్ద సంఖ్యలో జరిగే అవకాశం ఉంది. ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే పర్యాటకులు ఎక్కువ సంఖ్య వెదురు బొంగు కొవ్వొత్తులను కొనుగోలు చేస్తారని ఆశిస్తున్నాం. ఒక్కొక్కటి సైజును బట్టి రూ.30 నుంచి రూ.40కు విక్రయిస్తున్నాం. ఐటీడీఏ పీవో కూడా సహకారం అందిస్తా మని చెప్పడం ఆత్మస్థైర్యాన్ని నింపింది. – బట్ట సుబ్బలక్ష్మి, దేవరపల్లి వీడీవీకె లీడర్, సున్నంపాడు

డిమాండ్‌ను బట్టి తయారీ



దీపావళి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని వెదురు బొంగులతో కొవ్వొత్తుల తయారీని ప్రోత్సహించాం. పండగ రోజునే కాకుండా పుట్టినరోజు వేడుకల్లోను వీటిని ఉపయోగించవచ్చు. ఈ ఏడాది తొలిసారిగా తక్కువ పెట్టుబడితో తయారు చేశారు. అమ్మకాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైతే ఎక్కువ సంఖ్యలో తయారీకి చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ, రంపచోడవరం

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



చొడుపల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి తదితరులు



రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. బుక్‌లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ



డి.భీమవరంలో కిరాణా దుకాణం యజమానురాలికి వివరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- చొడుపల్లిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. పల్లెనిద్ర' నిర్వహణ

చింతపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో చొడుపల్లిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చొడుపల్లి పంచాయతీకి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేకూరిన లబ్ధి వివరాలను తెలియజేశారు. అభివృద్ధి పరంగా గత ప్రభుత్వానికి ప్రస్తు ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గిరిజనులకు వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో స్థానిక సమస్యలు పరిష్కరించినట్టు చెప్పారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మళ్లీ మనమంతా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చొడుపల్లి గ్రామంలో అమ్మఒడి పథకంలో రూ.1.45 కోట్లకు పైబడి లబ్ధి చేకూరిందన్నారు. సుమారుగా 451 మందికి పింఛను రూపంలో రూ.4.25 కోట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి మళ్లీ జగనన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, చొడుపల్లి సర్పంచ్ లలిత, ట్రైకర్ డైరెక్టర్ లోవరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఎంపీటీసీలు జయలక్ష్మి, ధారలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ పాల్గొన్నారు. పార్టీ నేతలు చొడుపల్లి సర్పంచ్ లలిత ఇంటివద్ద పల్లె నిద్ర నిర్వహించారు.



గూడలో నిర్వహించిన పల్లె నిద్రలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పార్టీ నేతలు

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: కుల, మత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికే సంక్షేమ పథకాలు అందించిన జగనన్న మళ్లీ రాష్టానికి అవసరమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఏపీ జగనే ఎందుకు కావాలంటే.. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని డి.చింతలవీధి, దాలిగుమ్మడి, గూడ గ్రామల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. గూడ గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు, బుక్‌లెట్లను ఆయన ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే రాష్టానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. పేదలకు అటవీ హక్కు పత్రాలు అందజేసిన ఘనత దివంగత సీఎం వైఎస్ తరువాత ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇంచార్జి రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దిలీప్ కుమార్, వైస్ ఎంపీపీ ప్రియాంక, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, ఎంఎల్‌వో శివరామకృష్ణ, పార్టీ గౌరవ అధ్యక్షుడు చినసత్యం, వాణిజ్య విభాగం జిల్లా ఇన్‌చార్జి ఒంటుబు సామ్యూల్, కల్చరల్ విభాగం జిల్లా ఇన్‌చార్జి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గూడలో పల్లె నిద్ర మండలంలోని గూడ గ్రామంలో పల్లె నిద్రను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో మహిళలు, గిరిజనులతో ఆప్యాయతంగా మాట్లాడి వారితో భోజనం చేశారు. అనంతరం గిరిజనులకు సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం

అడ్డతీగల: ప్రజల సంక్షేమాన్ని నిరంతరం ఆకాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మంలంలోని డి.భీమవరంలో శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిత గ్రామ కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు.అనంతరం ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు.గృహసారధులకు కిట్లను అందజేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పేర్కొన్నారు. సుపరిపాలనతో రాష్ట్రాభివృద్ధి,సంక్షేమం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని సేవలు ఎలా ముంగిట్లో లభ్యమవుతున్నాయన్నారు. ప్రజల భాగోగుల కోసం ధారాదత్తం చేసి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ మనం ఎన్నుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. పేరిట ఉన్న బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మద్దాల వీర్రాజు,డి.భీమవరం సర్పంచ్ చెక్కా శంకర బాబు,మండల జెసిఎస్ కన్వీనర్ నక్కా మోహన్, పలువురు వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

మాచ్‌ఖండ్ ప్రాజెక్ట్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

- వించ్ హౌస్‌కు మరమ్మతు చేస్తుండగా ప్రమాదం
- చక్రాల మధ్య ఇరుక్కుపోయిన చెయ్యి
- నుజ్జయిన వేలు



నిరో గ్లిక్ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

ముంచంగిపుట్టు: మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో గురువారం రాత్రి ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ప్రమాదానికి గురయ్యాడు. మెకానిక్ సబ్‌డివిజన్ చెందిన ఉద్యోగి నిరో గల్లి వించ్ హౌస్ చక్రాలకు మరమ్మతులు చేస్తుండగా అతని ఎడమ చెయ్యి చక్రంలో ఇరుక్కుపోయింది. వేలు నుజ్జయింది. అతనిని హుటాహుటిన ఒనకడిల్లీలోని ప్రాజెక్ట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యులు వెంటనే అత్యవసర వైద్యం అందించారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో అరకు విద్యార్థి ప్రతిభ

- బంగారు పతకం సాధించిన అజిత్‌కుమార్



ట్రోఫీ అందుకుంటున్న అజిత్‌కుమార్, సహచరులు

అరకులోయ టౌన్: విశాఖ స్వర్ణభారతి స్టేడియంలో ఈనెల 9,10 తేదీల్లో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి అజిత్ కుమార్ ప్రతిభ కనబరిచాడు. 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో బంగారు పతకం సాధించినట్టు ప్రిన్స్‌పాల్ పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అజిత్‌కుమార్‌ను ఆయనతోపాటు కోచ్ రాజుబాబు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

అటవీ అమరవీరులకు నివాళి





అటవీ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్

సాక్షి,పాడేరు: రాష్ట్ర అమరవీరుల సంస్మరణ దినాన్ని శుక్రవారం పాడేరు అటవీ డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. అటవీ,వన్యప్రాణుల సంరక్షణలో అమరులైన అటవీశాఖ అధికారులు,ఉద్యోగుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్, పాడేరు డీఎఫ్‌వో వినోద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అటవీ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం అటవీ అధికారులు,ఉద్యోగుల శాంతి ర్యాలీని పాడేరు పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారులు, ఎఫ్ఆర్వోలు, డీఆర్వోలు,బీట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి వంద రోజుల పని

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: ఏజెన్సీలోని ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఏటా వంద రోజుల పనిదినాలు కల్పించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే అధికారులను ఆదేశించారు. పీవో తన చాంబర్‌లో శుక్రవారం ఏడు మండలాల ఉపాధి హామీ ఏపీడీ, ఏపీవోలతో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని రోజులు ఉపాధి పనులు కల్పించారని దానిపై సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రారంభించిన ఉపాధి పనులు పూర్తిచేయాలన్నారు. ప్రతీ నెలలో ఒక్కో మండలంలో ఎంత మందికి ఉపాధి పనులు కల్పిస్తున్నారు.. ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి తదితర విషయాలపై ఉపాధి సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో ఉపాధి పనులకు సంబంధించిన పనులు ఎక్కడ నిర్వహించింది పీవో తెలుసుకున్నారు. ఉపాధి పనుల ద్వారా హార్టికల్చర్ ఆదేవిధంగా వివిధ రకాల పనులు ప్రారంభించి మధ్యలో నిలిచిన పనులు పూర్తికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఏపీడీలు భాగ్యరావు. ఎల్. రాంబాబు, సాయిబాబా పాల్గొన్నారు.

భర్త చేతిలో భార్య హతం

- మద్యం తాగొద్దని వారించడంతో కర్రతో దాడి
- తీవ్రంగా గాయపడి మృతి



లక్ష్మి మృతదేహం

కొయ్యూరు: మండలంలోని మూలపేట పంచాయతీ పాలమామిడిలో భర్త చేతిలో భార్య హతమైంది. మద్యం సేవించవద్దని చెప్పిన భార్యను తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. కొయ్యూరు ఎస్ఐ రాజారావు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మూలపేట పంచాయతీ పాలమామిడికి చెందిన కొర్రా సత్తిబాబు మద్యానికి బానిస అయ్యాడు.భార్య కొర్రా లక్ష్మి(16)మద్యం సేవించవద్దని చెప్పేది. డబ్బులు ఖర్చు కావడంతో పడుతున్న ఇబ్బందులను తెలిపేది.అదే మాదిరిగా గురువారం రాత్రి కూడా సత్తిబాబు మద్యం తాగేందుకు వెళ్తున్నాడు. దీనిపై మద్యం తాగవద్దని ఆమె వారించింది. ఇద్దరి మధ్య మాటకు మాట పెరిగింది. దీనిని తట్టుకోలేని సత్తిబాబు అక్కడే ఉన్న కర్రను తీసి లక్ష్మి ఎడమ తలమీద బలంగా కొట్టాడు.అది తగలరాని చోట తగలడంతో లక్ష్మి కొద్దిసేపటికి మరణించింది. దీనిపై శుక్రవారం ఉదయం ఎస్ఐ రాజారావుకు ఫిర్యాదు అందింది. వెంటనే ఆయన మండల కేంద్రానికి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలమామిడి వెళ్లి విచారించారు.ఈ మేరకు పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు సత్తిబాబు పరారీలో ఉన్నట్టు ఆయన తెలిపారు.



క్లుప్తంగా

14న అప్రెంటిస్ మేళా

కంచరపాలెం: ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ విశాఖ డివిజన్ ఆధ్వర్యంలో ఐటీఐలో ఈ నెల 14న కంచరపాలెంలో ప్రభుత్వ పాత ఐటీఐ కళాశాల ఆవరణలో అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడుతున్నామన్నారు. వివిధ ట్రేడుల్లో ఐటీఐ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు మేళాలో పాల్గొనాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీ 9 గంటలకు నేరుగా బయోడేటా, ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి


నారాయణ మూర్తి (ఫైల్)

రాజవొమ్మంగి: కుటుంబ కలహాల నేపథ్యంలో క్రిమిసంహారక మందు సేవించిన వ్యక్తి కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించినట్లు రాజవొమ్మంగి పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... గత నెల 28వ తేదీన మండలంలోని లబ్బర్తి గ్రామానికి చెందిన పైలా నారాయణమూర్తి (47) పొలాలకు ఉపయోగించే క్రిమిసంహారక మందు సేవించాడు. అతడిని కుటుంబ సభ్యులు కాకినాడ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. మృతుడికి ఇరువురు సంతానం ఉన్నారు. అతడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జగనన్నకు చెబుదాంకు విశేష స్పందన


అర్జీలు అందజేసేందుకు బారులు తీరిన ప్రజలు


వృద్ధుడి సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ సుమిత్‌కుమార్


ట్యాబ్ అందజేస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

- వినతుల అందజేసేందుకు తరలివస్తున్న గిరిజనులు
- సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు
- కొయ్యూరులో 318 అర్జీల స్వీకరణ

కొయ్యూరు: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో స్వీకరించిన వినతులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ తక్షణం స్పందిస్తున్నారు. పరిష్కారానికి వెనువెంటనే చర్యలు తీసుకుంటుండటంతో గిరిజనుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కొయ్యూరులో శుక్రవారం నిర్వహించిన స్పందనలో 318 వినతులు అందజేశారు. పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో ఎంపీడీవో లాలం సీతయ్యను కలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ అభినందించారు. రాజవొమ్మంగి జెడ్పీ పాఠశాల విద్యార్థిని హేమ సత్యప్రసన్నకు కలెక్టర్ చేతులమీదుగా ట్యాబ్ అందజేశారు

వినతుల్లో కొన్ని..

- పలకజీడి నుంచి ఈదులబంద, అక్కడ నుంచి బిల్లపాలెంకు రహదారి నిర్మించాలని, రేవులకోట కంతారం, బిల్లపాలెం, తోటచిలుక, పాలసముద్రం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని యూ.చీడిపాలెం సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో వినతులు అందజేశారు.
- రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా రామాలయం వెనక ఉన్న కాలువపై వంతెన నిర్మించాలని, వ్యవసాయ మోటార్లు అందజేయాలని రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం అధికారులను కోరారు.
- కొయ్యూరు పీఏసీఎస్‌కు సొంత భవనం మంజూరు చేయాలని, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలివ్వాలని పీఏసీఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు కోరారు.
- గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కొయ్యూరు సర్పంచ్ మాకాబ బాలరాజు వినతిపత్రం అందజేశారు.
- ఆడాకులలో ఆయుర్వేద ఆస్పత్రికి భవనం మంజూరు చేయాలని ఆడాకుల సర్పంచ్ కురుపల్లి అప్పారావు వినతిపత్రం ఇచ్చారు.
- ఏలేశ్వరం నుంచి రేవళ్లకు వస్తున్న బస్సును దాకోడు వరకు పొడిగించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరారు.

రేవళ్లులో పాఠశాల ఏర్పాటుకు ఆదేశాలు

- వినతిపై కలెక్టర్ తక్షణ స్పందన

కొయ్యూరు మండలం రేవళ్లలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ఐదేళ్ల క్రితం యాజమాన్యం మూసివేసింది. ఇక్కడ 120 మంది విద్యార్థులు చదువుకునేవారు. స్కూల్ మూతపడటంతో ఐదు నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొయ్యూరు, రాజేంద్రపాలెం పాఠశాలలకు రావాల్సి వస్తోంది. ఈ సమస్యను నాలుగేళ్ల క్రితం అరకు ఎంపీ మాధవి దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకువెళ్లారు. ఆమె ఆదేశాల బొంకుల పాలెం పాఠశాల నుంచి ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై నియమించి పాఠశాల తెరిపించారు. ఏడాది తరువాత మళ్లీ మూతపడింది. అప్పటినుంచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కొయ్యూరులో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో గ్రామస్తుల తరఫున జన్ని నాగేంద్ర కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన ఆయన తక్షణం స్కూల్ ఏర్పాటుకు విద్యాశాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు.

టూరిజం కార్మికుల చర్చలు విఫలం


మాట్లాడుతున్న పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, డీబీఎం హరిత


చర్చల్లో పాల్గొన్న టూరిజం కార్మికులు

అరకులోయ టౌన్: జిల్లాలోని అరకులోయ, అనంతగిరి, బొర్రా, తైడా జంగిల్ బెల్స్, లంబసింగిలోని టూరిజం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులతో శుక్రవారం పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ హరితతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. కోవిడ్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన పర్యాటకశాఖ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా కోలుకుంటున్న తరుణంలో సమ్మె సరికాదని, సమస్యలు పరిష్కారానికి మార్చి వరకు గడువు ఇవ్వాలని పర్యాటకశాఖ ఆర్‌డీ కోరారు. ఇప్పటికే టూరిజంలో పనిచేసే కార్మికులు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాల నిమిత్తం ఇస్తున్న మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచామన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి బస్‌పాస్ అలవెన్స్‌లు రూ.705 నుంచి రూ. 1010కి పెంచుతామన్నారు. ఈసందర్భంగా ఏపీ టూరిజం మెన్‌పవర్, కాంట్రాక్ట్, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గంగరాజు, వి. బాబురావు మాట్లాడుతూ గత నెల 17న టూరిజం ఎండీ కన్నబాబు, కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబుతో కార్మికులు జరిపిన చర్చల్లో 15 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇది జరిగి నెల రోజులు గడుస్తున్నా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టలేదన్నారు. 2010లో జరిగిన చర్చల్లో కుదిరిన ఒప్పందం ప్రకారం సమాన పనికి సమాన వేతనం, హెచ్‌ఆర్‌సీ పాలసీ అమలు, జీతాలు పెంపుదల, డైలీవేజ్ కార్మికులకు అఫ్‌క్యాస్, గ్రాట్యుటీ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. లేకుంటే ఈనెల 11వ తేదీ శనివారం నుంచి సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. దీనిపై ఆర్‌డీ శ్రీనివాస్ మధ్యప్రదేశ్‌లోని ఎన్నికల విధుల్లో ఉన్న టూరిజం ఎండీ కన్నబాబుతో ఫోన్‌లో చర్చించారు. కార్మికుల ముఖ్యమైన డిమాండ్‌లు మార్చి నెలలోగా పరిష్కారిస్తామని టూరిజం ఎండీ చెప్పినట్లు కార్మికులకు ఆర్‌డీ వివరించారు. తమ ప్రధాన డిమాండ్‌లలో కొన్నయినా పరిష్కరించాలని, లేకుంటే సమ్మె చేపడతామని తెలిపారు. ఇదే విషయాన్ని అక్కడి నుంచి కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫోన్‌లో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శనివారం ఉదయం ఆరు గంటల నుంచి ఆరు యూనిట్ల ఎదుట సమ్మె చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌వీ నారాయణరావు, వి. అంజలిరావు, అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు, ఆరు టూరిజం యూనిట్ల కార్మికులు పాల్గొన్నారు.





నేటి నుంచి సెలవులు

దొండపర్తి: జూనియర్ కాలేజీలకు శనివారం నుంచి 13వ తేదీ వరకు సెలవులుగా రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఆర్. సత్యనారాయణ ప్రకటించారు. రెండో శనివారం, ఆదివారంతో పాటు 13వ తేదీ దీపావళి సెలవు ప్రకటించిన నేపథ్యంలో మూడు రోజులు కాలేజీలు మూసివేయాలని, ఎటువంటి ప్రత్యేక తరగతులు, పరీక్షలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లిన బైక్

నీట మునిగి యువకుడి మృతి


చెరువులో లభ్యమైన దుర్గాప్రసాద్ మృతదేహం

కూనవరం: ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లడంతో నీట మునిగి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని లింగాపురం గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వీఆర్‌పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన పొడ్తుల దుర్గాప్రసాద్(23), తన తండ్రి రాంబాబుతో కలిసి ఉదయం చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి సంతకు చాటలు, బుట్టలు అమ్మకునేందుకు వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో తండ్రిని ఆటో ఎక్కించి ఇంటికి పంపి, తాను మిగిలిన వెదురు చాటలు ద్విచక్ర వాహనంపై కట్టుకుని కూనవరం టూ చట్టి రోడ్డులో స్వగ్రామానికి వస్తుండగా లింగాపురం గ్రామ సమీపంలో ఈ ప్రమాదానికి గురయ్యాడు. వాహనంతోపాటు అతడు చెరువులో పడిపోయి మృతి చెందాడు. ఆ దారిలో వస్తున్న కొందరు యువకులు చెరువు సమీపంలో చాటలు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి వాటి దగ్గరకు వెళ్లి చూడగా ద్విచక్ర వాహనం చెరువులో గుర్తించారు. అనంతరం చెరువులో గాలించగా మృతదేహం లభించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సై బి. వెంకటేష్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోతులగుట్ట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అధికారుల పనితీరు మెరుగుపడాలి


మాట్లాడుతున్న ఉమ్మడి జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: మండల స్థాయి అధికారుల పనితీరు మెరుగుపడాలని, ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఉమ్మడి విశాఖ జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొన్నారు. ఎంఈవో క్రిష్ణమూర్తి విద్యాశాఖ పనితీరుపై వివరిస్తుండగా రంగబయలు, బుంగాపుట్టు, బూసిపుట్టు, లక్ష్మీపురం పంచాయతీల్లోని ఉపాధ్యాయులు సక్రమంగా విధులు రావడం లేదని పలువురు సభ్యులు తెలిపారు. దీనిపై ఎంఈవో స్పందించి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో వైద్యులు రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అందుబాటులో ఉండడం లేదని పలువురు సభ్యులు చెప్పారు. సక్రమంగా విధులు నిర్వహించాలని ఆమె వైద్యులకు సూచించారు. ఆర్‌డబ్ల్యూస్ పనులపై పర్యవేక్షణ కొరవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలున్నాయని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ నిర్లక్ష్యంపై సభ్యులు మండిపడ్డారు. అక్రమ కట్టడాలు జరగకుండా చూడాలని పలువురు సభ్యులు తెలిపారు. జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలతో సమన్వయం చేసుకొని విధులు నిర్వహించాలని, తీరు మారకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఏవో శ్రీనివాసబాబు, ఏటీడబ్ల్యూవో స్వర్ణలత, జీసీసీ మేనేజర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONE SITTING

- ONE SITTING : 10th, 12th, B.A., B.Com, B.Sc., PG, B.Ed., Engineering, Pharmacy, Nursing, Agri, VET. From Recog. Universities (For Discont. /Drop out) Exam in Nov/Dec. WES / IQAS / EMBASSY Attestation will be done Cont: ✆ : 73383 76874 [R-142]

Real Estate

FLAT FOR SALE

- కేవలం 4 లక్షలు డౌన్ పేమెంట్ చేసి మెగా గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో మీ సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి. మీ ఫ్రీ EMI. 24 నెలలు పాటు మేమే పే చేస్తాము. 3 లక్షల వరకు PMAY సబ్సిడీ కలదు. ఫోన్ : 70130 99505 [V- 5954]
- Yendada 3BHK East, West Facing 1350 sft 5th Floor. 503 & 597. 100% Vasthu Flats Ready for Sale East (72Lakhs), West (70Lakhs) No Brokers, Cont: 90106 95599, 94400 68080. [P-193052]

PLOT FOR SALE

- 7 లక్షలకే 116 గజాలు, GVMC పరిధి 77వ వార్డులో ఇల్లులు మధ్య, దగ్గరలో అన్ని సౌకర్యాలు కలవు. ఫోన్ : 80196 24319 [V- 794499]
- 20 లక్షలకే ఇళ్ళు 5 లక్షలకే 100 గజాలు ఇళ్ళ స్థలాలు విశాఖపట్నం సిటీలో ఆరిలోవ, పెందుర్తి, VZM సిటీ సమీపంలో రెడ్డిపల్లి, గుజుపురుపేట, శ్రీకాకుళం సిటీ సమీపంలో రణస్థలం. ఫోన్: 78619 73283, 83744 82518 [V- 797003]
- భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్‌హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డుకు అనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గు॥ 6,999/- మాత్రమే. ఫోన్: 96661 69013 [V- 667]
- VUDA 269 Syds, 39x62, W/F 50 Roads. 330 Syds (43.6x70) WN/F. 60, 100, Roads. 165 Syds. (43.6x35) W/F. Vepagunta to Gosala. BRTC 200ft Road Facing layout full Development area Nr. BRTC Roads. Ph : 83094 94629, 98851 80930 [V- 2804]

Services

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

OLD AGE HOME

- వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్: 63046 41223 [V- 669]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2231]
- నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2242]

Wanted

- గాజువాకలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ (Female Only) కావలెను. అర్హత : ఇంటర్ / డిగ్రీ కలిగి ఉండవలెను. జీతం : 7వేలు. ఫోన్ : 98485 77745, 96666 94545 [V-794497]
- Wanted NET / Xerox Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16. Ph : 98482 81659, 90009 20204 [V- 2245]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221911]
- SBI Life లో అడ్వైజర్ / సేల్స్ మేనేజర్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th - డిగ్రీ & Govt. & Pvt., Rtd., ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్ వైఫ్స్, Ex. సర్వీస్ మెన్స్ సంప్ర. PM : 30k - 50k. ఫోన్ : 90522 16662 [V-2236]
- మెస్‌లో పనిచేయుటకు వంట మాస్టర్స్ స్త్రీ/పురుషులు, వంట గదిలో పనిచేయుటకు స్త్రీ. Cleaning / Supply చేయుటకు, కూరగాయలు కట్ చేయుటకు కట్టింగ్ మాస్టర్స్ : 81794 39944 [V-3935]
- వైజాగ్ పోర్టు, MVP కాలనీలలో సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ సూపర్ వైజర్లు కావలెను. PF, ESI, 5 లక్షలు ఇన్స్యూరెన్స్, జీతం : 10 వేలు నుంచి 20వేలు. RSR. ఫోన్ : 77029 59468, 87904 11889 [V-1252]
- Competitive Aspirant to teach Arithmetic / Pure Maths Reasoning / G.S. / English. Timing: 2:00 - 5:00 PM. Place: L.Kota. Ph: 9246714392 Freshers Can Apply. [V-5957]
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7899]
- హైదరాబాద్‌లోని స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. రూమ్ మరియు భోజనం, బస్ పాస్ ఫ్రీ జీతం రూ. 12,000 నుండి 20,000. Ph: 9676950291, 8340028105 [HA-12533]
- Wanted Co-Ordinator's to work in a Christian Organization. Salary: 25,000/- ✆ 8618178750 [G-469]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.



- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

అమరవీరుల త్యాగాలు మరువలేనివి


రంపచోడవరంలో నివాళులర్పిస్తున్న డీఎఫ్‌వో నరేంథిరన్


ఇందుకూరులో నివాళులర్పిస్తున్న రేంజర్ దుర్గాకుమార్‌బాబు

రంపచోడవరం డీఎఫ్‌వో నరేంథిరన్


రాజవొమ్మంగిలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

రంపచోడవరం: అటవీ రక్షణలో అమరులైన అటవీ అధికారుల, సిబ్బంది త్యాగాలు ఎప్పటికి మరువలేనివని రంపచోడవరం డీఎఫ్‌వో జీజీ నరేంథిరన్ అన్నారు. రంపచోడవరంలో శుక్రవారం అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. రంపచోడవరం రేంజర్ ఎస్‌ఏకె ఆజాద్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

దేవీపట్నం: విధి నిర్వహణలో అమరులైన అటవీ సిబ్బందికి ఇందుకూరు రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి దుర్గాకుమార్‌బాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అటవీ సిబ్బంది, అధికారులు ర్యాలీ నిర్వహించారు. అటవీ సిబ్బంది రాజ్యలక్ష్మి, శేఖర్, స్వామి కుమార్, హరీశ్వర్, వీరన్నదొర, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో శుక్రవారం రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన వారికి నివాళులర్పించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం


బంగారుమెట్టలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి విశాఖ జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ పేదలకు మేలు జరగాలంటే జగనన్న మళ్లీ రావాలన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీడీవో కిరణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, సర్పంచులు రత్న, రమేష్, ఎంపీటీసీలు కొండమ్మ, సుబ్బలక్ష్మీ, నేతలు మూర్తి, కొండలరావు, కృష్ణమోహన్, సన్యాసిరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణపతక విజేతకు ఘన స్వాగతం


భైరాగినాయుడును అభినందిస్తున్న క్రీడాకారులు, స్థానికులు

సాక్షి,పాడేరు: గోవాలోని ఇటీవలె 37 జాతీయ క్రీడల్లో భాగంగా ఆర్చరీ క్రీడలో బంగారుపతకం సాధించి, శుక్రవారం పాడేరు విచ్చేసిన భైరాగినాయుడుకు ఘన స్వాగతం లభించింది. పాడేరు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు విద్యార్థులు, క్రీడకారులు, అభిమానులు నడుమ భైరాగినాయుడును విజయోత్సవ ర్యాలీతో ఊరేగించారు. అల్లూరి జిల్లా ఆర్చరీ ఆకాడమీ ఫౌండర్ కోచ్ సుధాకర్‌నాయుడుతో పాటుగా ఆర్చరీ క్రీడాకారులు, వందేమాతరం శ్రీనన్న. తదితరులు అభినందనలు తెలిపారు.

16 కిలోల గంజాయి స్వాధీనం


అరకులోయలో గంజాయి నిందితులతో ఎస్‌ఐ సంతోష్, సిబ్బంది


అనంతగిరిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, అదుపులో నిందితులు

అరకులోయటౌన్: అరకులోయ ఆర్టీసీ బస్సు కాంప్లెక్ వద్ద శుక్రవారం 13 కిలోల గంజాయితో ఆరుగురు నిందితులను పట్టుకున్నట్టు అరకులోయ ఎస్‌ఐ సంతోష్ తెలిపారు. వీరిలో బెంగుళూరుకు చెందిన ఇద్దరు, డుంబ్రిగుడ మండలం, కించుమండ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఉన్నారన్నారు. వీరిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచగా రిమాండ్ విధించగా, విశాఖ సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. దాడిలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత

అనంతగిరి: అరకు నుంచి మైదాన ప్రాంతానికి ద్విచక్రవాహనంపై తరలిస్తున్న మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ కరక రాము తెలిపారు. మండలంలోని డముకు జంక్షన్ వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అరకు వైపు నుంచి వచ్చిన ద్విచక్రవాహనం నిలిపి తనిఖీ చేయగా మూడు కిలోల గంజాయి బయటపడింది. గంజాయిని స్వాధీనం చేసుకుని, గంజాయి తరలిస్తున్న విశాఖపట్నం ప్రాంతానికి చెందిన పిల్ల దేవకిరణ్, వేపాడ రవిరాజ్, అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం బలియగుడ గ్రామానికి బురిడీ కోటేశ్వరరావును అరెస్ట్ చేశామన్నారు. ముగ్గురినీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లుగా ఎస్‌ఐ తెలిపారు.

పలు రైళ్ల దారి మళ్లింపు

తాటిచెట్లపాలెం (విశాఖ): విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న భద్రతాపరమైన పనుల కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు సీనియర్ డీసీఎం ఎ.కె. త్రిపాఠి తెలిపారు. 13న హతియా-ఎర్నాకుళం(22837) సూపర్ ఫాస్ట్, 14న హతియా-ఎస్ఎంవీ బెంగళూరు(12835) సూపర్‌ఫాస్ట్, 15న జసిద్ధి-తాంబరం(12376) సూపర్‌ఫాస్ట్, 16న టాటా-యశ్వంత్‌పూర్(18111) ఎక్స్‌ప్రెస్, 17న టాటా-ఎస్ఎంవీ బెంగళూరు(12889) సూపర్‌ఫాస్ట్, 13 నుంచి 17వ తేదీ వరకు ధన్‌బాద్-అలెప్పీ(13351) బొకారో ఎక్స్‌ప్రెస్, ఈ నెల 23, 25, 27, 28వ తేదీల్లో ముంబయి-భువనేశ్వర్ (11019) కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు విజయవాడ-ఏలూరు-నిడదవోలు మీదుగా కాకుండా వయా విజయవాడ-గుడివాడ-భీమవరం టౌన్-నిడదవోలు మీదుగా ప్రయాణిస్తాయి.

● గిరిలో బంతి సిరులు


ఏజెన్సీలో బంతిపూల సీజన్ కావడంతో గిరిజన మహిళలు పూల అమ్మకాలతో బిజీగా మారారు. వేకువజామునే బంతిపూలను సేకరించి వెనువెంటనే పాడేరు మార్కెట్‌కు బుట్టలతో పూలను మోసుకుని తీసుకువస్తున్నారు. బుట్ట పూలను రూ.80నుంచి రూ.100 విక్రయిస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. – సాక్షి, పాడేరు